# ఈస్టర్ ఆదివారం రోజున యేసు మరణం జయించి తిరిగి లేచాడు మరియు నిరంతరం జీవిస్తాడు

పిల్లల అభ్యాస క్రియలలో దేనినైనా ఎన్నుకొండి.

ఈ క్రింది పటాన్ని చూస్తూ పిల్లలు తిరిగి గీయాలి లేదా దానికి రంగులు వేయాలి.



టీచర్ గానీ లేదా ఒక బిడ్డగానీ యేసు పునురుత్థానుడై లేచిన కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి. మార్కు 15:1-16:8 యేసు ఎలా మరణించాడో, ఎలా పాతిపెట్టబడ్డాడో తిరిగి మూడు రోజుల తర్వాత మరణాన్ని జయించి ఎలా లేచాడో ఈ వాక్యభాగం తెలియజేస్తుంది.

కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి. ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది.

యేసు తాను మరణించి తిరిగి లేవడం ద్వారా మనకొరకు ఏం చేశాడు? *(యేసు రక్తం మన పాపాలను శుద్ధీకరించింది. ఆయన పునరుత్థానం, ఆయన యందు విశ్వాసముంచిన వారందరికి జీవాన్నిస్తుంది.)*

పిలాతు యేసును ఏమని పిలిచాడు? *(యూదుల రాజు మార్కు 15:2)*

సైనికులు యేసుతో ఎలా ప్రవర్తించారు? *(మార్కు 15:17-19)*

ఆయన తలకుపైగా వారు ఏం వ్రాసి ఉంచారు? *(మార్కు 15:26)*

యేసు తాను మరణించకముందు ఏమని కేక వేశాడు? *(మార్కు 15:34)*

అరిమతయి యోసేపు ఏంచేశాడు? *(మార్కు 15:43-46)*

రాతి సమాధి ద్వారానికి అడ్డంగా ఏం పెట్టారు? *(మార్కు 15:46)*

ఎవరు సమాధివద్దకు వెళ్ళి అది ఖాళీగా ఉందని కనుగొన్నారు? *(మార్కు 16:1)*

**ఈస్టర్ కథలోని కొన్ని భాగాలను నాటికగా ప్రదర్శించండి**

ఆరాధన యొక్క ముఖ్య నాయకునితో కలిసి ఆరాధన సమయంలో పిల్లలు తమ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

దాని కొరకు సిద్ధపడేటప్పుడు మీరు పిల్లలతో సమయం గడపండి.

వాక్యభాగంలో ఉన్న సన్నివేశాలకు వీరేమైనా కలపవచ్చు లేదా తొలగించవచ్చు.

చిన్న పిల్లలు నాటిక కొరకు సిద్ధపడుతుండగా పెద్ద పిల్లలు వారికి సహాయపడాలి.

పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

**కథకుడు :** కథ చెప్పండి ఎప్పుడు ఏం చెప్పాలో పిల్లలకు జ్ఞాపకం చేయండి.

**సైనికులు :** కొరడా, ముళ్ళకిరీటం పై వస్త్రం మొదలైన వాటిని సిద్ధపర్చుకోవాలి.

**యాజకుడు**

**యేసు**

**పిలాతు**

**యోసేపు :** ఒక వస్త్రాన్ని తయారుచేసుకోవాలి.

చిన్నిపిల్లలు క్రింది పాత్రలు ధరించాలి.

**స్త్రీలు :** అత్తరు సీసా తయారు చేసుకోవాలి.

**జనసమూహం**

**దేవదూత**

ఈస్టర్ నాటికను మూడుభాగాలుగా ప్రదర్శించాలి.

### మొదటి భాగం (మార్కు 15:1-20)

**కథకుడు :** కథలో మొదటి భాగాన్ని మార్కు 15:1-20 ఆధారంగా చెప్పాలి లేదా చదివి వినిపించాలి. తర్వాత "

**యాజకుడు:** రాజా, ఇతడు మా మతాచారాలను చట్టాలను, అతిక్రమించాడు గనుక ఇతడు మరణానికి పాత్రుడు.

**పిలాతు :** యేసూ, నీవు యూదులకు రాజువా?

**యేసు :** అబివును.

**పిలాతు :** ఆశ్చర్యపడినట్టుగా చూస్తాడు తర్వాత "ఈ మనుషునిలో నాకు ఏ తప్పు కనబడలేదు. ప్రజలారా నేను మీకొరకు ఇతన్ని విడిచిపెట్టాలని కోరుకొంటున్నారా?

**జనసమూహం :** కోపంగా బరబ్బాను విడిచిపెట్టు, యేసును సిలువవేయి.

**పిలాతు :** సైనికులారా ఇతన్ని తీసుకొనివెళ్ళి సిలువవేయండి

**సైనికులు :** యేసును కొరడాలతో కొట్టినట్టుగా నటించాలి. తర్వాత ఒక అంగీని తొడిగించి ముళ్ళకిరీటాన్ని ఆయన తలమీద పెట్టాలి. తర్వాత గేళిచేస్తూ "యూదులరాజా నీకు జయం! ఇదిగో నీ కిరీటం, నీ రాజవస్త్రం ఇదిగో! ఇదిగో నీ సిలువ! నీవు దీన్ని ఎత్తుకొని నడువు!

### రెండవ భాగం (మార్కు 15:22-47)

**కథకుడు :** కథలో రెండవ భాగం చెప్పండి లేదా మార్కు 15:22-47 నుండి చదవండి. కథకుడు కథ చెప్తుండగా యేసు వంగి, ఒక బరువైన సిలువను తన వీపుమీద మోసుకొని వెళ్తున్నట్టుగా గదిలో తిరుగుతుండాలి. కథకుడు చెప్పడం ముగించగానే సైనికులు సిలువను తీసి నేలమీద పెట్టాలి.

**కథకుడు :** "సైనికు లేమంటున్నారోవినండి" అనాలి.

**సైనికులు :** యేసును సిలువకు మేకులతో బిగించినట్టుగా నటించాలి. తర్వాత " మనమాయన వస్త్రాలు చీట్లు వేసి పంచుకొందాం రండి" అనాలి. తర్వాత సిలువకు బిగించిన యేసును పైకిత్తి నిలువ బెట్టినట్టుగా నటించాలి. సిలువ లేనట్టయితే ఒక కుర్చీమీద చేతులు చాపి నిలబడాలి.

**జన సమూహం :** చూడండి ఆయన తలమీద ఏం వ్రాసి ఉందో యేసు యూదుల రాజట! ఓహో యేసూ నిన్ను నీవే ముందు రక్షించుకో.

**యాజకుడు :** యేసూ నీ శక్తిని చూపించు సిలువదిగి రా

**యేసు :** గట్టిగా "నా తండ్రీ నన్నెందుకు చేయి విడిచావు?"

**స్త్రీలు :** ఓహ్! యేసు మరణించాడు.

**మూడవ భాగం (మార్కు 16:1-8)**

**కథకుడు:** కథలో మూడవ భాగం చెప్పాలి లేదా మార్కు 16:1-8 నుండి చదవాలి.

"యోసేపు ఏమంటున్నాడో వినండి. అనాలి.

**యోసేపు:** పిలాతూ, యేసు శరీరాన్ని పాతిపెట్టడానికి నాకు అనుమతివ్వండి. (స్త్రీలు చూస్తూ నిలబడతారు) యేసును సిలువపై నుండి దించి కొత్తగుడ్డతో చుట్టి సమాధిలో ఉంచుతాడు. (టేబుల్ క్రిందపెట్టి దానికి కుర్చీ అడ్డంగా పెట్టాలి)

**కథకుడు:** మూడవ దినాన గొప్ప అద్భుతం జరిగింది. "రాయినిని తొలగించండి. యేసు లేచి ఒక ప్రక్కకునడిచెను".

**స్త్రీలు :** పరిమళ సుగంధములు తీసికొని సమాధియొద్దకు వెళ్ళిరి. కన్నీరు తుడుచుకొని, అడిగిరి "ఈ బరువైన రాయిని ఎవరు ప్రక్కకు దొర్లించిరి?" "చూడండి, రాయి పోయినది!" "చూడండి, అక్కడ దేవదూత ఉన్నాడు."

**దేవదూత :** యేసు మరణాన్ని జయించి తిరిగి లేచాడు వెళ్ళి ఆయన శిష్యులకు చెప్పండి.

**కథకుడు:** నాటిక అయిపోయిందని ప్రకటించి ప్రదర్శనలో సహాయపడిన వారికి కృతజ్ఞతలు తెలుపండి.

ఆయన మరణించి తిరిగి లేవడం ద్వారా మనకొరకు ఏం చేశాడో చెప్పమని పిల్లలు పెద్దల నడగాలి. యేసు రక్తం మన పాపాలను దూరం చేసి శుద్ధీకరించిందనీ, ఆయన పునరుత్థానం ఆయన యందు విశ్వాసముంచిన వారందరికి జీవాన్నిస్తుందని చెప్పాలి.

యేసు సిలువ మీద ఉన్న చిత్రాన్ని కొందరు పిల్లలు గీయాలి మరికొంత మంది ఆయన సమాధి బయట సజీవునిగా నిలబడి ఉన్న చిత్రాన్ని గీయాలి. పిల్లలు తమచిత్రాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి యేసు మన కొరకు ఎలా మరణించాడో, మూడవ దినాన తిరిగి లేవడం వల్ల మనకు జీవాన్ని ఎలా ఇచ్చాడో ఈ పటాలు చూపిస్తున్నాయని చెప్పాలి.

1 పేతురు 1:3ను **కంఠస్థం చేయండి.**

**కవిత:** కీర్తన 21:1-4 వచనాలను పిల్లలు ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం అప్పజెప్పాలి. పెద్ద పిల్లలు స్వంతగా యేసు పునరుత్థానమును గూర్చి పద్యాలు, కవితలు లేదా పాటలు వ్రాయవచ్చు.

**ప్రార్థన:** "ప్రియమైన యేసూ, ఈనాడు మేము నీ మరణ పునరుత్థానాలను జ్ఞాపకం చేసుకొంటున్నాం. నీ మరణం ద్వారా మాకు పాప క్షమాపణ లభించింది నీ పునరుత్థానం మాకు జీవాన్నిచ్చింది. నిన్ను స్తుతిస్తున్నాం!"

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net